ఉపాధి హామీకి లింకు సరైంది కాదు

● ప్రగతిశీల యువ జన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్

యాదగిరిగుట్ట : కాచారం గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న బేజాడి కుమార్

యాదగిరిగుట్ట, జనవరి23 : 2023-24 సంవత్సరంలో 20 రోజుల పనిదినాలు పూర్తి చేసిన కూలీలకే రూ. 12 వేల ఇస్తామంటూ లింక్ పెట్టి లబ్ధిదారులను తగ్గించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తున్నదని ప్రగతిశీల యువ జన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ మండిపడ్డారు. మండలంలోని కాచారం గ్రామసభలో గురువారం ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారుల లిస్టు చదివి గ్రామ సభను ముగిస్తున్నారని అన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు తీసుకునే సమయం ఇవ్వడంలేదని, లబ్ధిదారులకు ఎలాంటి రసీదు ఇవ్వడం లేదని తెలిపారు. ఉపాధిహామీకి భూమిలేని కుటుంబాలకు లింక్ పెట్టి ఆ పథకాన్ని నీరుగార్చే విధంగా ఉందని చెప్పారు.

కాంగ్రెస్‌ది అసమర్థ పాలన

● ప్రశ్నించే బీఆర్ఎస్ నాయకులను అడ్డుకోవడం సరికాదు : బీఆర్ఎస్

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు బొట్ల నర్సింహ

మోటకొండూర్, జనవరి 23 : కాంగ్రెస్‌ది అసమర్థత పాలనని, పోలీసుల నిర్బంధంలో గ్రామసభలు నిర్వహించడం సరికాదని మాజీ ఉపసర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు బొట్ల నర్సింహ అన్నారు. మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ నాయకులతో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మండల కేంద్రంలో అధికారులు నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో లబ్ధిదారుల జాబితాపై ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకోవడం సరికాదని అన్నారు. గ్రామసభ నుంచి నాయకులను బయటకు తీసుకెళ్లడమే కాకుండా పోలీసు వాహనం ఎక్కించే ప్రయత్నం చేయడం హేయమైన చర్య అని తెలిపారు. బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, నాయకులు అనంతుల జంగారెడ్డి, ఎండి బురాన్, జివిలి కపల్లి వెంకటేశ్, మల్గ గౌరయ్య, భూమండ్ల యాదయ్య, లక్ష్మీనారాయణ, బుగ్గ భాస్కర్, మహేశ్, ఎల్లేందర్ తదితరులు ఉన్నారు.

ప్రింటెడ్ ఇక్కత్ వస్త్రాలను అరికడతాం

● కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ ఆర్థిక వ్యవహారాల డైరెక్టర్ అశోక్ కుమార్ జస్వాల్

చేనేత వస్త్రాల తయారీని తెలుసుకుంటున్న అశోక్‌కుమార్ జస్వాల్

భూదాన్‌పోచంపల్లి, జనవరి 23 : ప్రింటెడ్ ఇక్కత్ వస్త్రాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ ఆర్థిక వ్యవహారాల డైరెక్టర్ అశోక్‌కుమార్ జస్వాల్ అన్నారు. గురువారం ఆయన వీవర్స్ సర్వీస్ సెంటర్ రాష్ట్ర డైరెక్టర్ అరుణ్‌కుమార్‌తో కలిసి భూదాన్‌పోచంపల్లిని సందర్శించారు. చేనేత కార్మికుల గృహాలను సందర్శించి మగ్గాలపై తయారవుతున్న చేనేత వస్త్రాలు, వారు అనుసరిస్తున్న సంప్రదాయ విధానాలు, డిజైన్లను ఆయన పరిశీలించారు. కార్మికుల స్థితిగతులు, వారికి అందుతున్న సౌకర్యాలు ప్రభుత్వం చేయూత అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. వస్త్రాల తయారీ ఉత్పత్తుల రేట్లు మార్కెట్ ఏ విధంగా ఉన్నది, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ఆరా తీశారు. గుజరాత్, సూరత్, తమిళనాడు రాష్ట్రాల నుంచి పోచంపల్లి ఇక్కత్ ప్రింటెడ్ వస్త్రాలు తక్కువ ధరకు లభ్యమవుతున్నాయని, దీంతో కార్మికులకు ఉపాధి కరువు అవుతుందని పలువురు కార్మికులు ఆయన ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రింటెడ్ వస్త్రాలను అరికట్టాలని కోరుతూ టై అండ్ డై అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. పోచంపల్లిలో మెగా క్లస్టర్‌ను ఏర్పాటు చేయాలని, డూప్లికేట్ వస్త్రాలను అరికట్టాలని కోరారు. కార్యక్రమంలో టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, రాష్ట్ర నాయకుడు తడక రమేశ్, సంఘ ప్రతినిధులు ముస్కూరి నరసింహ, వనం దశరథ, గంజి బాలరాజు పాల్గొన్నారు.

డ్రోన్ సాయంతో టీబీ రోగుల శాంపిళ్ల సరఫరా

డ్రోన్‌తో టీబీ రోగుల శాంపిళ్లను పంపిస్తున్న వైద్యులు

అడ్డగూడూరు, జనవరి 23: మండలంలోని చౌళ్లరామారం గ్రామంలో గురువారం టీబీ రోగుల నుంచి శాంపిళ్లను సేకరించి రామన్నపేట ప్రభుత్వ దవాఖానకు డ్రోన్ సహాయంతో పంపినట్లు మండల వైద్యాధికారి భరత్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గిరిజన, కొండ ప్రాంతాల మధ్య జాతీయ టీబీ నిర్మూలన కార్యక్రమం కింద కఫం నమూనాలు, మందుల రవాణాలో ఐ-డ్రోన్ సాధ్యాసాధ్యాల అధ్యయనంలో భాగంగా మండలంలోని చౌళ్లరామారం గ్రామం నుంచి 12 మందికి టీబీ వ్యాధిని నిర్ధారించడానికి శాంపిళ్లను రామన్నపేట దవాఖానకు పంపినట్లు తెలిపారు. అడ్డగూడూరు నుంచి రామన్నపేటకు 53 కిలోమీటర్ల దూరం ఉంటుందని, వాహనంతో పంపిస్తే 1.20 నిమిషాలు పడుతుందని, అదే డ్రోన్‌తో 30 నిమిషాల సమయం మాత్రమే పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్సు శారద, సూపర్‌వైజర్ సరోజన, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కాళేశ్వరం జలాలతో చెరువుల నింపాలని ఒంటి కాలితో నిరసన తెలుపుతున్న రైతులు

సాగు జలాల కోసం ఒంటి కాలితో నిరసన

రాజాపేట, జనవరి 23 : కాళేశ్వరం 15 ప్యాకేజ్ ద్వారా రాజాపేట మండలం గొలుసు కట్టు చెరువులు నింపి సాగు జలాలు అందించాలని గురువారం మండల కేంద్రంలో రైతులు ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోకుల జశ్వంత్ మాట్లాడుతూ సాగు జలాలు లేక మళ్లీ కరువుతో వలసలు వెళ్లే పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పాలకులు వెంటనే ఇచ్చిన మాట ప్రకారం చెరువులు కుంటలు నింపి రైతులను ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతులు కుమ్మరి లక్ష్మణ్, కాకాల ఉపేందర్, గుంటి మధుసూదన్ రెడ్డి, నాగిర్తి గోపిరెడ్డి, వీరేశం, యమ్మ భాస్కర్, ఉప్పలయ్య గౌడ్, బోనాల వెంకటేశ్, రైతులు పాల్గొన్నారు.

'బ్రిడ్జి నిర్మాణ పనుల్లో జాప్యం తగదు'

రాజాపేట, జనవరి 23 : బ్రిడ్జి నిర్మాణ పనుల్లో సంబంధిత కాంట్రాక్టర్ జాప్యం చేయడం తగదని రేణికుంట గ్రామ మాజీ ఉప సర్పంచ్ బూర్గు శేఖర్ రెడ్డి అన్నారు. బేగంపేట వాగులో నిర్మిస్తున్ని బ్రిడ్జిని గురువారం ఆయన పరిశీలించారు. బ్రిడ్జి పనులు నత్త నడకన కొనసాగుతునన ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదన్నారు. ఆయన వెంట ఐరేని శ్రీధర్, కొత్తపల్లి ప్రసాద్, రేగొండ మధు, బాలమల్లు, నాగార్జున, సీతారాములు, మధు పాల్గొన్నారు.

తేది: 22-01-2025

బహిరంగ ప్రకటన

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఘటకేసర్ బ్రాంచి శ్రీ నునావత్ మహేందర్, తండ్రి: శ్రీ హరిలాల్ యొక్క ఫైల్ **నెం. 7006030000818**ను లీగల్ ఓపీనియన్ కొరకు నాకు అప్పగించినదని ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేస్తున్నాను. దాఖలు చేసిన డాక్యుమెంట్లలో రెండు లింక్ డాక్యుమెంట్ సర్టిఫైడ్ కాపీ అనగా SRO భువనగిరి పరిధిలో, యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి సిటీ, మండలం మరియు మున్సిపాలిటీ, బ్లాక్ నెం. 1, వార్డ్ నెం. 2, సర్వే నెం.1 43లో గల 200 చ.గజాలు లేదా 167.22 చ.మీటర్ల విస్తీర్ణం, ప్లాట్ నెం. 1పై నిర్మించబడిన టాయిలెట్స్ మరియు ఓపెన్ యార్డ్‌తో ఆరు రూములు కలిగిన ఇం.నెం. 1-3-247/1 యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** 30' వెడల్పు రోడ్, **దక్షిణం:** 100' జగదేవ్‌పూర్ రోడ్, **తూర్పు:** పాములపర్తి మంగమ్మ ఇల్లు, **పడమర:** పొరుగువారి ఇల్లుకు సంబంధించి శ్రీమతి కె.రాజేశ్వరి పేరున అనుగు నర్సమ్మ మరియు శ్రీ అనుగు సీతారారెడ్డి ద్వారా ఎగ్జిక్యూట్ చేసిన **నెం. 4277/2005, తేది: 02-09-2005** కలిగిన గిఫ్ట్‌డీడ్ మరియు శ్రీ ఏనుగు రాజమల్లయ్య పేరున శ్రీ కొడిమి సత్తిరెడ్డిచే ఎగ్జిక్యూట్ చేసిన **నెం. 1834/1988, తేది: 17-08-1988** కలిగిన సేల్‌డీడ్ ఉన్నవి. విచారణ సమయంలో ఒరిజినల్స్ పోయినవని తెలియజేశారు.

డాక్యుమెంట్ల అక్రమ స్వాధీనంలోగల వ్యక్తి/వ్యక్తులతో వ్యవహరించరాదని ఇందుమూలంగా సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది. పోయిన డాక్యుమెంట్ ఆధారంగా పైన తెలిపిన ఆస్తికి సంబంధించి ఎవరైనా వ్యక్తి/వ్యక్తులు ఏవైనా వ్యవహారాలు కుదుర్చుకుంటే వారి స్వంత నష్టపూచీపై చేసినట్లవుతుంది మరియు అటువంటి వ్యవహారాలు పరిగణించబడవు.

పై డాక్యుమెంట్ ఎవరికైనా దొరికితే ఈ నోటీసు ప్రచురణ నుండి 15 రోజులలోగా దిగువ చిరునామాలో వాటిని అందజేయాలి.

సదరు ఆస్తిపై ఎవరికైనా ఏదేని క్లెయిమ్/ప్రయోజనం/వివాదం ఉన్నట్లయితే నోటీసు ప్రచురణ నుండి 15 రోజులలోగా దిగువ సంతకందారుకు తెలియజేయాలి. లేనిపో సదరు ఆస్తిపై తదుపరి క్లెయిమ్ అనుమతించబడదు.

సం/- T.N. హరిప్రియ, అడ్వకేట్
కౌన్సెల్ ఫర్ LICHFL HYA 0006
ఇం.నెం. 2-17-76/2/46, రాఘవేంద్రనగర్ కాలనీ, సర్వే ఆఫ్ ఇండియా ఎదుట, ఉప్పల్ రోడ్, హైదరాబాద్-500 039, **ఫోన్: 9848219788.**

గ్రామ సభల్లో జనాగ్రహం

పథకాలకు అర్హులను ఎంపిక చేయలేదని మండిపాటు.. అధికారుల నిలదీత

భువనగిరి మండలం చందుపట్లలో అధికారులను నిలదీస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మోటకొండూర్, జనవరి 23: మండల కేంద్రంలో గురువారం అధికారులు ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభ రసాభాసగా మారింది. అధికారులు లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించగా అనర్హులకు పథకాలు రావడమేటని నిలదీశారు. లబ్ధిదారుల జాబితాపై మహిళలు పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులపై గ్రామస్తులు ప్రశ్నల వర్షం కురిపించగా సమాధానం చెప్పలేకపోయారు. పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారు వందల సంఖ్యలో ఉంటే అర్హులుగా పదుల సంఖ్యతో కూడిన లిస్టు రావడమేటని అధికారులను ప్రశ్నించారు. మోటకొండూరులో పోలీస్ పహరాలోనే పూర్తిగా గ్రామ సభ జరిగింది. అధికారులు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు.

ప్రశ్నించిన నాయకుల అడ్డగింత

మండల కేంద్రంలో జరిగిన గ్రామసభ నుంచి అధికారులను పథకాల అమలు తీరుపై వివరణ ఇవ్వాలని కోరిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులను గ్రామసభ నుంచి పోలీసులు బయటికి తీసుకెళ్లారు. బీఆర్ఎస్ నాయకులను పోలీసు వాహనం ఎక్కించి అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. దీంతో బీఆర్ఎస్ నాయకులు గ్రామసభ ముందు నిరసన వ్యక్తం చేశారు.

మాటూరులోనూ అదే రీతిలో..

మండలంలోని మాటూరు గ్రామంలో చేపట్టిన గ్రామసభలోనూ అధికారులను గ్రామస్తులు నిలదీశారు. అర్హులకే పథకాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

బొందుగుల, రఘునాథపురంలో అధికారుల నిలదీత

రాజాపేట : మండలంలోని పాముకుంట, రఘునాథపురం, బొందుగుల, కొండ్రెడ్డిచెరువు, పుట్టగూడెం గ్రామాల్లో గురువారం ప్రజా పాలన గ్రామసభలు కొనసాగాయి. ఈ సందర్భంగా పలు పథకాలకు ఎంపికైన లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించారు. బొందుగుల, రఘునాథపురం గ్రామాల్లో లబ్ధిదారుల జాబితాలో పేరు లేని వాళ్లు అధికారులను నిలదీశారు. మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్, ఎంపీడీఓ నాగవేణి, తాసీల్దార్ దామోదర్, ఏఓ పద్మజ ఎంఈఓ రమేశ్, ఎంపీఓ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : వస్తాకొండూర్ గ్రామసభలో అధికారులతో వాగ్వాదం చేస్తున్న యువకుడు

మల్కాపురంలో రభస

తుర్కపల్లి : మండలంలోని మల్కాపురం గ్రామసభలో పలువురు గ్రామస్తులు అర్హులైన వారి పేర్లు లిస్ట్‌లో లేవని, కాంగ్రెస్ పార్టీ నాయకులు తమకు నచ్చినవారి పేర్లను ఎంపిక చేశారని అధికారులను నిలదీశారు. నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరిగిందని అధికారులతో వాగ్వాదానికి దిగారు. అదే విధంగా మండలంలోని దత్తాయపల్లి, చిన్నలక్ష్మాపూర్, దయ్యంబండతండా, కొండాపురం, రాంపురం, రామోజీనాయక్‌తండా, నాగాయపల్లి గ్రామాల్లోనూ ప్రజలు అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో తాసీల్దార్ దేశ్యా, ఎంపీడీఓ రూన్సీలక్ష్మీబాయి పాల్గొన్నారు.

దరఖాస్తు దారుల పేర్లు చదివారు.. గ్రామసభ ముగించారు

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కొరటికల్, కప్రాయపల్లి, రాఘవాపురం, పుల్లాయిగూడెం, తిమ్మాపురం, రహీంఖాన్‌పేట గ్రామాల్లో గురువారం ప్రజాపాలన గ్రామసభలు జరిగాయి. కొరటికల్‌లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాల కోసం కేవలం దరఖాస్తులు చేసుకున్న వారి పేర్లను మొత్తం చదివి వినిపించారు. దీంతో గ్రామస్తులు గ్రామ సభలోనే లబ్ధిదారుల ఎంపికను ప్రకటించాలని అధికారులను నిలదీశారు. ప్రజలకు సరైన సమాధానం చెప్పకుండానే గ్రామ సభ ముగిసిందంటూ అధికారులు వెళ్లిపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామ సభల్లో మండల ప్రత్యేకాధికారి రాజారాం, తాసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ రాములునాయక్, డిప్యూటీ తాసీల్దార్ సఫియొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభను అడ్డుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు

బీబీనగర్ : సంక్షేమ పథకాలు అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం భారీ ప్రచారం చేసుకుంటున్నది. కానీ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో జరిగిన గ్రామసభ పూర్తి విరుద్ధంగా జరిగింది. గ్రామ సభను పూర్తిగా కాంగ్రెస్ పార్టీ నాయకులే అడ్డుకున్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పేర్లు ముసాయిదా జాబితాలో లేవని అధికారులతో వాగ్వాదానికి దిగారు. ముసాయిదా జాబితాలో ఉన్న పేర్లు చదవకుండా అడుగడుగునా అడ్డుపడ్డారు. మరికొంత మంది మహిళలు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకుని అధికారులు ఇచ్చిన రసీదును ఎత్తి చూపిస్తూ తమ పేర్లు ముసాయిదా జాబితాలో లేవని అధికారుల పైకి దూసుకు వచ్చారు.

అనర్హులను జాబితాలో చేర్చారని..

మండలంలోని వెంకిర్యాలలో అనర్హులను ముసాయిదా జాబితాలో చేర్చారని అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందజేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు.

అడ్డగూడూరులో రసాభాస

అడ్డగూడూరు : మండలకేంద్రంతో పాటు లక్ష్మీదేవికాల్వ, కొండంపేట, కోటమర్తి, కంచనపల్లి గ్రామాల్లో గురువారం గ్రామసభలు నిర్వహించారు. అడ్డగూడూరులో గ్రామసభలో అనర్హులకే జాబితాలో పేర్లు వచ్చాయని ప్రజలు అధికారులను నిలదీశారు. ఇది తుది జాబితా కాదని అధికారులు తెలుపగా ఇంకెప్పుడు తుది జాబితాను ప్రకటిస్తారని ప్రశ్నించారు. ఇదేమి ప్రజాపాలన అంటూ మండిపడ్డారు. ఆయా కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి కృష్ణ, తాసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ ప్రేమలత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

భువనగిరి మండంలో గందరగోళం

భువనగిరి కలెక్టరేట్ : భువనగిరి మండలంలోని హన్మాపురం, గౌస్‌నగర్, చందుపట్ల, కేసారం, వీరవెల్లి, రెడ్డినాయక్ తండా, బీఎన్, తిమ్మాపురం, తుక్కాపూర్, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో గురువారం నిర్వహించిన గ్రామసభల్లో ప్రజల నుంచి తీవ్ర స్థాయిలో నిరసనలు వెల్లువెత్తాయి. సంక్షేమ పథకాల అమలు తీరులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. చందుపట్ల, తుక్కాపురం, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు గ్రామసభలు నిర్వహిస్తున్న అధికారులను నిలదీశారు.

భువనగిరి పట్టణంలో

భువనగిరి అర్బన్ : భువనగిరి పట్టణంలోని 4, 10, 15, 16, 19, 22, 28, 29 వార్డులలో వార్డు సభలు గురువారం కొనసాగాయి. వార్డు సభలలో ప్రభుత్వం పథకాలకు అర్హులైన లబ్ధిదారుల జాబితాను ప్రదర్శించారు. పట్టణంలోని 18, 23, 25, 27వ వార్డుల్లో నిర్వహించిన సభల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని చెప్పారు.

అర్హులందరికీ పథకాలు : ప్రభుత్వ విప్ బీర్ల

మోటకొండూర్ : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని చాడలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామసభలలో ఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా అధికారులు పరిశీలిస్తారన్నారు. చాడ గ్రామ చెరువులోకి 10రోజుల్లో నీళ్లు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్యరెడ్డి, వైస్ చైర్మన్ మదార్‌గౌడ్, ఆర్డీఓ కృష్ణారెడ్డి, డీఆర్‌డీఓ పీడీ నాగిరెడ్డి, ఎంపీడీఓ ఇందిరా, ఏఓ రమాదేవి పాల్గొన్నారు.

అర్హులకే సంక్షేమ పథకాలు : కలెక్టర్

సంస్థాన్ నారాయణపురం/వలిగొండ/రామన్నపేట : అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు పని చేయాలని కలెక్టర్ హనుమంతురావు సూచించారు. సంస్థాన్‌నారాయణ పురం మండల కేంద్రం, వలిగొండ మండలంలోని నాతాళ్లగూడెం, రామన్నపేట మండలంలోని సిరిపురంలో గురువారం ఆయన గ్రామ సభలను పరిశీలించారు. నియోజక వర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. అర్హుల జాబితాలో పేర్లు రానివారు గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆర్డీఓ శేఖర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ జయశ్రీ, తాసీల్దార్లు, శ్రీనివాస్‌రెడ్డి, లాల్‌బహదూర్, కృష్ణ, ఎంపీడీఓలు ప్రమోద్ కుమార్, జితేందర్‌రెడ్డి, యాకూబ్‌నాయక్, ఎంపీఓలు కేదారీశ్వర్, నరసింహారావు, ఏపీఓ ప్రశాంతి, ఏఈ గాలయ్య, మండల ప్రత్యేక అధికారి జగన్నాథం, ఏఓలు అంజనీదేవి, వర్షిణీ, ఏపీఓ యాదయ్య పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి మండలంలో..

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కప్రాయ పల్లి, రామలింగంపల్లి, జిబ్లక్‌పల్లి, ధోతిగూడెం, అంతమ్మగూడెం, రేవనపల్లి, సీతవాణిగూడెం, భావనరుషిపేటలో గురువారం గ్రామసభలు నిర్వహించారు. ధోతిగూడెంలో గ్రామ సభలో అధికారులను జాబితాలో పేర్లు లేని వారు నిలదీశారు. రైతులకు పూర్తిగా రుణ మాఫీ కాలేదని, రైతుబంధు రాక ఇబ్బందులు పడుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోచంపల్లిలో ఆధార్ సెంటర్ లేక మండల ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని, వెంటనే కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్, కౌన్సిలర్ దేవరాయకుమార్, అధికారులు గుత్తా వెంకటరెడ్డి, శైలజ, నాయకులు పగిల రామ్‌రెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, మందాడి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు అందించండి.. ఎంపీడీఓ కాళ్లు మొక్కిన సామాన్యుడు

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని పోర్లగడ్డ తండా,నారాయణపురం, డాకుతండా, కొత్తగూడెం, పుట్టపాక, లింగావారిగూడెం గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలు రసాభాసాగా మారాయి. సంక్షేమ పథకాలు అర్హులకు మాత్రమే కేటాయించాలని కోరుతూ నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో చిలువేరు భిక్షం అనే వ్యక్తి ఎంపీడీఓ ప్రమోద్ కుమార్ కాళ్ల మీద పడి వేడుకున్నాడు. దరఖాస్తు దారుల జాబితా కాదు..అర్హుల జాబితా చదవాలని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. లబ్ధిదారులను ఏ ప్రాతి పదికన గుర్తించారో చెప్పాలని అధికారులతో వాగ్వాదానికి దిగారు. గతంలోనే 200 రూపాయలు ఖర్చు పెట్టి దరఖాస్తులు చేశామని, మళ్లీ ఎందుకు దరఖాస్తులు చేయాలని ప్రశ్నించారు.

పీపల్‌పహాడ్‌లో అధికారుల నిలదీత

చౌటుప్పల్ రూరల్ : చౌటుప్పల మండలం పీపల్‌పహాడ్‌లో ప్రభుత్వం ప్రకటించిన పథకాలు ఇవ్వకపోవడంతో ప్రజలు అధికారులను నిలదీశారు. మండలంలో గురువారం అంకిరెడ్డిగూడెం, ఆరెగూడెం, ఎస్. లింగోటం, పీపల్‌పహాడ్, మందళ్లగూడెం, చిన్నకొండూరు, ఎల్లగిరి గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. అన్ని గ్రామాల్లో అధికారులను ప్రజలు నిలదీయడంతో మరోసారి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అర్హులైన పేదలను ఎందుకు లబ్ధిదారులుగా గుర్తించలేదో చెప్పాలని అధికారులను ప్రశ్నించారు. ఎన్నికల్లో లబ్ధి పొందడానికే ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నదని, ప్రజలకు మాత్రం ఏమీ ఉపయోగం లేదని మండిపడ్డారు. పీపల్‌పహాడ్ గ్రామ సభలో ప్రత్యేక అధికారి సీహెచ్ శ్రీనివాస్, అగ్రికల్చర్ అధికారి నాగరాజు పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు రావడం లేదని వాగ్వాదం

గుండాల : మండలంలోని వస్తాకొండూర్, పెద్దపడిశాల, నూనెగూడెం, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. వస్తాకొండూర్, పెద్దపడిశాల గ్రామాల్లో వివిధ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు మాత్రమే చదువుతున్నారని ఎంపిక చేసిన జాబితాలోని పేర్లను చదవడం లేదని అధికారులతో ప్రజలు వాగ్వాదం చేశారు. భూములు బంగ్లాలు ఉన్న వాళ్లకే కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు ఇస్తున్నదని పెద్దపడిశాలలో పలువురు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాసీల్దార్ జలకుమారి, ఐబీ ఏఈ పరమేశ్వర్, ఏపీఎం అంజయ్య, డీటీ నీలిమా అధికారులు పాల్గొన్నారు.

అనర్హులను ఎంపిక చేశారని వాగ్వాదం

మోత్కూరు : మండలంలో పనకబండ, పొడిచేడు, సదర్శాపురం గ్రామాల్లో గురువారం నిర్వహించిన గ్రామ సభలు రసాభాసగా మారాయి. లబ్ధిదారుల ఎంపిక జాబితా అవకతవకలతో ఉందని, తాజా మాజీ సర్పంచునైనా తమకు కనీస సమచారం లేకుండా ఎలా తయారు చేశారంటూ పనకబండ మాజీ సర్పంచ్ బత్తిని తిరుమలేశ్ తాసీల్దార్ రాంప్రసాద్‌ను నిలదీశారు. పొడిచేడు, సదర్శాపురంలో అధికారులతో గ్రామస్తులు వాగ్వాదం చేశారు. మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ నగర్, అన్నెపు వాడ, కొండగడపలోనూ సభలు నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ వెంకటయ్య, కమిషనర్ శ్రీకాంత్, ఎంపీడీఓ బాలాజీ పాల్గొన్నారు.

తుర్కపల్లి : మల్కాపురంలో అర్హుల జాబితాలో తమ పేర్లు లేవని అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

బీబీనగర్ : అర్హులకు సంక్షేమ పథకాలు అందజేయాలని అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు

మోటకొండూర్ మండల కేంద్రంలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

రాజాపేట : పాముకుంటలో గ్రామసభకు హాజరైన జనం

సంక్షేమ పథకాలు ఎవరికి ఇవ్వాలో తెలుసు

మల్లాపురం గ్రామసభలో కాంగ్రెస్ నాయకుడి వివాదాస్పద వ్యాఖ్యలు

యాదగిరిగుట్ట : మల్లాపురంలో రసాభాసగా గ్రామసభ

యాదగిరిగుట్ట : మండలంలోని మల్లాపురంలో గురువారం జరిగిన గ్రామసభలో భూములున్న వారికి రైతు కూలీ కింద రూ. 12 వేల ఆర్థిక సాయం ఎలా ఇస్తారని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులివ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. దాంతో డబ్బులు తీసుకుని, తాగి ఓట్లేస్తే ఇలానే ఉంటుందని ఇందిరమ్మ కమిటీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంగ సత్యనారాయణ గ్రామస్తులపై మండిపడ్డాడు. పథకాలు ఎవరికి ఇవ్వాలో మాకు తెలుసని, అందరికీ రావని అన్నారు. అంతలోనే అర్హులందరికీ అందజేస్తామని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చే